# అల్లుడా – ఆటంకం

రుద్రావఝుల సన్యాసిరావు

**'డ్యూటీకి పోతున్నా' కేకవేసి బయలుదేరాడు ఆనందు. లేటయింది!**

కంపెనీ బస్సు రావడానికి పది నిమిషాలుంది. సిగరెట్టు కొని ముట్టించాడు.

"ఏంవోయి కొత్తపెళ్ళికొడుకా ఎలాగున్నావ్" కుశలప్రశ్న వేశాడు టెలిఫోన్ ఆపరేటరు మోహనరావు.

"బాగానే వున్నానండి మీ దయవల్ల."

'వెధవని రెండు తంతే బాగుణ్ను' అనుకున్నాడు మనసులో.

కొత్తగా పెళ్ళయిన సంగతి, ఆషాఢమాసం సంగతి తెలిసే కావాలని అడుగుతున్నాడు.

'ఈడియట్.' మామగారు మరీను. మంచిరోజని ఆషాఢమాసం రావడానికి మూడురోజులు ముందుగానే తీసికొని వెళ్ళిపోయారు. అత్తారి వూరు పదిహేను మైళ్ళ దూరమే అయినా వెళ్ళకూడదు. లక్ష్మి వెళ్ళి వారంరోజు లయింది.

మొన్న శనాదివారాలు వీక్లీఆఫ్ కద, వెళ్తానంటే యింట్లో బామ్మ దగ్గర నుంచి చెల్లెళ్ళ వరకు వార్నింగ్ వెళ్ళకూడదని, వెళ్ళితే ఏవేవో అనర్థాలవుతాయని. ఏమిటో ఆ అనర్థాలు చెప్పలేదు.

'ఆషాఢమాసంలో అల్లుడు, అత్తగారు ఓ గడప దాటకూడదురా ఆనందూ' అంటూ ఏవేవో ఏకరువు పెడుతుంది బామ్మ. దానికంటె పూర్తిగా అరవ సినిమా చూడ్డం నయం. ఇవాళింకా లక్ష్మి వారం. రెండురోజులు చేస్తేనేగాని వీక్లీ ఆఫ్ రాదు. తరువాత డే షిఫ్టు. అంతా గానుగెద్దు వాటం.

"ఏంటోయి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు. అదిగో మన బస్సు." అనడంతో ఆనందు ఈ లోకంలో పడ్డాడు. వెంటనే మెరుపులాంటి అయిడియా వచ్చింది.

" 'సిక్' అని మా షిఫ్టు ఇంజనీరుకి చెప్పండి" అనడం బస్సు వెళ్ళిపోవడం వెంట వెంటనే జరిగాయి. తర్వాత జ్ఞాపకమొచ్చింది శలవులన్నీ అయిపోయాయని, యిది లాస్ ఆఫ్ పే అవుతుందని.

'ఈ బేగ్ నీ దగ్గరుంచు.' అంటూ పాన్ షాపులో పడేసాడు.

దొండపర్తి నుంచి న్యూకాలనీ బస్‌స్టాపుకి వచ్చాడు.

మరో సిగరెట్టు ముట్టించాడు.

తనక్కడికి వచ్చిన పావుగంటలోను రెండు పదమూడులు వచ్చి 'ధన్ ధన్' మని శబ్దంతో కదిలాయి.

'తనక్కావలసినపుడు ఈ బస్సులు రావు!' విసుక్కున్నాడు. అంతలోనే వచ్చింది మాడుగుల బస్సు. వెంటనే బస్సు ఎక్కాడు.

బస్సు కదిలింది.

'అత్తగారు, మావగారు ఏమనుకుంటారో ఏమో ?'

'అనుకుంటే అనుకోని, మనసులో కద ఏడుస్తారు.'

'నాన్నకి తెలిస్తే ? ...'

'ఎవరేం అనుకుంటే ఏం.'

'బామ్మ అన్నట్టు తనని వాళ్ళ యింట్లోకి రానిస్తారా ?"

'రానీయకేం చేస్తారు ? అల్లుడు వస్తే పొమ్మనరుగద.' అల్లుడుగా ధైర్యం తెచ్చుకున్నాడు.

సబ్బవరం దగ్గర బస్సు ఆగింది. బస్సు ఎక్కుతున్నవారితో దిగుతున్నవారితో తన బట్టలు నలిగిపోతాయేమోనని బెంగ.

ముందు సీట్లో వున్నవాళ్ళకి షట్టింపులు లేవట్లున్నాయి.

'అదృష్టవంతులు.'

'మావయ్యగారు వస్తామండి.' అంది ముందు సీట్లో కొత్తకోడలు.

'విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్.'

అదృష్టవంతులు. హనీమూన్‌కి వెళ్తున్నట్లున్నారు.



( 47వ పేజీ చూడండి)

## ప్రశ్నావళి

- కె. రామలక్ష్మి

ప్రభాకర్, నెల్లూరు

కష్టం అంటే ఏమిటి ?

★ మనం అనుకున్నది అనుకున్నట్టు జరక్క పోవడమే !

ఎ. ఎస్. ఆర్. కురబలకోట

మగవాళ్లకంటే తాము అధికులమని గర్వపడే స్త్రీలకు మీ సలహా ఏమిటి ?

★ అధికులమని గర్వపడకండి — సమానుల మని చాటండి — అని.

జి. ఎమ్ ఆర్ కోడంగల్

గడచిన మీ జీవితంలో మీరు సాధించిన ప్రగతి ఏమిటి ?

ఇరవై సంవత్సరాల కిందట — కావాలనుకున్నా యన్ని పెళ్లాడాను . చాలా ప్రగతి అనిపూరుకున్నాను.

కె. ఎస్. ఎన్. హరిపాలెం

ఒక సినిమా పాటలో జీవనదులు కృష్ణ, గోదావరి, తుంగభద్ర ఉండగా అని వుంది జీవ నదులు గంగ సింధు బ్రహ్మపుత్రలు కదా !

★ మొన్నీమధ్య రచయిత్రుల సభ ముగింపు రోజున "జన గన మన గుంటూరు..." అంటూ జాతీయగీతం పాడబోయారు మాబోంట్లవారి గోల వల్ల సాగలేదు. ఎవరిష్టం వారిదిగా వుంది రోజు. దారిగుంటల్లో నక్కల్లాగా ఎవరి ప్రాంతంలో వాళ్లే ఏలుతూ, దేశం, జాతీయతా భావం అన్న మాటే జ్ఞాపకం పెట్టుకోడంలేదు.

టి. వి. ఆర్. నెల్లూరు

ఆడదాని ఓరచూపులో — జగాన ఓడిపోని ధీరుడెవ్వరూ ?

★ లేరూ !!

టి. ఎమ్. ఆర్. కరీంనగరు

మీరు ఎంతగా పురోగమిస్తున్నప్పటికి ఏ విషయం లోనూ పురుషులతో సరిపోరు...

★ అంత తొందరపడకండి — మీరే మాట మార్చుకోవలసి రావచ్చు!... ఎవరిమీద వారికంత అత్యుత్తమాభిప్రాయం చాలు — సిగ్గుతో తల వంచ డానికి !

డి ఎస్. ఎన్. కరీంనగరు

ప్రేమ దైవస్వరూపం అంటారెందుకు ?

★ నిర్వచనానికి అతీతమైనది కనుక.

వి. ఆర్. హెచ్. ఎస్. కల్లూరు

భర్త చెప్పిన మాటలు వినికూడా అలా నడు చుకోలేని భార్య నెలా అర్థం చేసుకోవాలి ?

★ మీరేం చెప్పారో... దాన్నిపట్టి వుంటుంది— వినడం వినకపోవడం అన్నది. (మనలో మన మాట : తెల్లచీర కట్టుకో మల్లెపూలు పెట్టుకో అంటేనే పిల్లిగా వుంటుందీనాటి ఆడవాళ్లకి — ఇంక, 'సవితిని తెచ్చాను. కాస్త సర్దుకుపో.' 'నా జీతం నేను తాగు తాను. నీ జీతంతో యిల్లుగడుపు...' 'నా యిష్టం— నా యిష్టం వచ్చినంతమంది పిల్లల్ని కంటాను. నోరుమూసుకు కనడమే నీ విధి...' అంటూ నస పెడితే — అసహ్యంగా వుంటుంది.)

పి. ఎల్. ఎన్. శ్రీకూర్మం

ఇప్పటి విద్యార్థుల వేషభాషలు చూస్తుంటే ముందుకు వెడుతున్నామా ? మొదటికి వస్తున్నామా?

★ అంత భయపడిపోకండి. ఈ వేషభాషలు శాశ్వతం కాదని మీకు వేరే చెప్పాలా ? జీవిత సుగమనానికి ప్రాతిపదికవైన విలువలు బేసిక్‌గా వున్నన్నాళ్లూ—బాహ్య రూపాలు ప్రమాదాలకిదారితియ్యవు.

వి. పి. వి. ఎల్. భద్రాచలం

మానవప్రత్యేకసంస్కృతికి ప్రతిరూపంఏమిటి?

★ నోరు నవ్వడం. నొసలు వెక్కిరించడం — ఇంకే — జంతుజాతిలో కూడా వుండదు — యిలాంటి లక్షణం !

జి. వి. ఆర్. హైద్రాబాదు

మీరిచ్చే సమాధానాలే మీ స్త్రీజాతి నైతిక పతనానికి దారితీస్తే. . బాధ్యులు మీరు కాదా ?

★ ఎంత పసివాడివోయ్ ! మంత్రాలకి చింత కాయలు రాలవు మాటలకి మనుషులు మారరు ఆ మాత్రం తెలియదా నాకు ?

కె. పి. ఎస్ ఎన్. బ్రాహ్మణగూడెం

గాంధీజీ సూత్రాలలో ఒకటైన మిక్కిలి శోచనీయమైన జీవహింస అంటే మీ దృష్టిలో .

★ ఒక్క చంపడమేకాదు సాటి మనిషిని — శారీరకంగా మానసికంగా హింసించడం కూడా — జీవహింసే — అని అర్థం చెప్పుకుంటాను

కె. వి. హైదరాబాదు

ఈ రోజుల్లో ఆడాళ్లు మగవాళ్లలాగా తయా రవుతున్నారు. వాళ్లు ఉద్యోగాలు చేస్తుంటే మగ వాళ్లకి ఉద్యోగాలు దొరక్క నానా యిబ్బందులకు గురి అవుతున్నారు.

★ "మీరు ఉద్యోగాల్లో వుండబట్టే యిన్నాళ్లు ఆర్థికంగా అడుగున పడిపోయి, మీ రిస్తే తిని, మానేస్తే పస్తుండి దిగజారిపోయాం అంచేత మీరు ఉద్యోగాలు మానండి మేం చేసుకుంటాం" అని స్త్రీలు అంటే మీరు సహిస్తారా ?... మీ రెందుకిలా సభ్యత లేకుండా 'మీమూలాన్నే' అంటూ ఆడిపోసు కుంటారు ? అర్థంలేని మాట.

---

బస్సు బయలుదేరింది !

పెళ్లిరోజు గుర్తుకి వచ్చింది.

బస్సు దిగ్గానే లక్ష్మికోసం వెతకటం, ఎవరికీ తెలికుండ పెరట్లో సాయంకాలం మాట్లాడు కోవడం...

తలంబ్రాలప్పుడు యిద్దరి తొందర...

'అక్కా ! పళ్లెం ఎత్తిపోసేవే' లక్ష్మి చెల్లెలు శశి తన పెళ్లప్పుడు ఏం చేయాలో నిర్ణయించు కున్నట్లుగా అనటం...

'గంటయినా పేర్లు చెప్పందే వదలం' అని అమ్మలక్కలు గుమ్మాల దగ్గర భీష్మించుకు కూచోవడం . ఇంకా యిటువంటివెన్నో గుర్తుకి వచ్చి తనలో తనే నవ్వుకున్నాడు.

వెధవ బస్సు ఈ జన్మకి చేరదుకాబోలు ఎడ్లబండి నయం.

'సంపంగిపూలండి, సంపంగిపూలు.'

'ఓ అర్ధరూపాయివి యివ్వు.'

బస్సు కదిలింది.

లక్ష్మికి ఈ పూలంటె ప్రాణం అందుకే మొదటిరోజు సంపంగిపూలు మొగలిరేకులతో పిరుదులదాకా వున్న జడ కుట్టేరు.

ఢనేల్‌మని శబ్దం అయింది. టైరు బరస్టు.

అంతా దిగిపోయారు.

వెధవ రూట్ బస్సులు. ఎప్పుడూ యింతే.

### అల్లుడూ — ఆటంకం

(30 వ పేజీ తరువాయి)

నాలుగున్నరయింది.

ఓ అరగంటలో చేరవలసింది.

చిలకా గోరింక ఓ చెట్టుకింద చేరి కబుర్లాడు కుంటున్నారు.

అబ్బ ! ఈ చుట్టకంపు వదలదు

సిగరెట్ ముట్టించాడు.

'ఎక్కండి, ఎక్కండి. టైరు మార్చాం ' క్లీనరు తొందరపెట్టాడు.

'అయిదయింది. అరగంట లేటన్నమాట.'

హమ్మయ్య మహాప్రస్థానం చేరాను.

'చోడవరం. దిగండి.' కండక్టరు కాఫీకి దిగుతూ అన్నాడు. పువ్వుల పొట్లంతో దిగాడు ఆనందు

దగ్గరున్న హోటలుకి వెళ్లి మొహం కడుక్కుని కాఫీ త్రాగి బయటపడ్డాడు.

అక్కడికి అత్తవారిల్లు దగ్గరే అయినా ఎంతో దూరంగ వున్నట్టనిపించింది.

అనుకోకుండ తను రావడం చూసి లక్ష్మి ముఖం సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఈ పూలు పెట్టుకుని ఇంకా మురిసిపోతుంది.

'మొదటఆట సినిమాకెళ్దాం' అంటే క్షణాల మీద రడీ అయిపోతుంది. ఇప్పటికే అయిదున్న రయింది. ఏ చీర కట్టుకుంటుందో ? యింకేది, తన కిష్టమయి కొన్న 'ప్రేమనగర్' చీర, దాని మ్యాచ్ జాకెట్టు వేసుకుంటుంది. అప్పుడు యిద్దరం సినిమా కెళ్తుంటే వీధిలో పెళ్లికాని పిల్లలు ఈర్ష్యపడాలి. పొడుగు ఎవరా అని తర్జన భర్జనలు పడాలి.

ఆషాఢమాసం పట్టింపు వున్న ఝుంఝుం పోగుగాళ్లు ముక్కుమీద వ్రేలేసుకోవాలి.

గుమ్మంలో అత్తగారు ఆనందుని చూసి కాస్త గాభరాపడి లోపలికిపోయి మామగార్ని పంపించారు.

'రావోయి ఆనందు !'

కుర్చీలో కూర్చుని కళ్లతో వెతుకుతున్నాడు. మామగారి ప్రశ్నలకి జవాబిస్తూనే.

'శశీ ! అక్కతో చెప్పు బావగారు వచ్చారని.'

'పెరట్లో కెళ్లింది. రాగానే చెప్తానండి నాన్నగారు.'

'వీధి కొట్టు తాళం తీయవే శశి, లక్ష్మి పెరట్లోంచి అలా వస్తోంది' అన్న అత్తగారి కేక అర్థమయింది ఆనందుకి.

చేతిలో సంపంగిలు నవ్వాయి